www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
శనివారం, 12 అక్టోబరు 2024
భద్రాద్రి కొత్తగూడెం

వైభవంగా శ్రీచక్ర రాజగోపురం

కలశ ప్రతిష్ఠాపన

- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల
- ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా
- హాజరైన పుష్పగిరి పీఠాధిపతులు

2

దేశాన్ని ఆకర్షించే విధంగా

సిరిపురాన్ని తీర్చిదిద్దుతాం

- ఆ గ్రామంపై మాకు ప్రత్యేక అభిమానం
- వీలైనంత త్వరగా సోలార్ విద్యుత్
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- పంటలకు ఉపయోగంతోపాటు ఆదాయానికి కూడా దోహదం

2



రఘునాథపాలెం మండలం జింకలతండాలో శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల

యువతను అగ్రభాగంలో నిలుపుతాం

- సమీకృత గురుకులాలకు రూ.5వేల కోట్లు కేటాయింపు ఓ విద్యా విప్లవం
- ఒక్కో పాఠశాల నిర్మాణానికి రూ.300కోట్ల నుంచి రూ.350కోట్ల వ్యయం
- రఘునాథపాలెంలో శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

2



బోనకల్ మండలం లక్ష్మీపురంలో శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

పేదింటి బిడ్డలకు మెరుగైన విద్య

- వ్యక్తిత్వాన్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమే చదువు
- ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు పలు రాష్ట్రాలకు ఆదర్శం కానున్నాయి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2



పాన్నెకల్లులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

సమానత్వం పెంచేందుకే గురుకులాలు

- అత్యాధునిక హంగులతో సముదాయాల నిర్మాణం
- విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

నేడు ఆయిల్‌ఫెడ్ పవర్‌ప్లాంట్ ప్రారంభం

హాజరుకానున్న మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి, కోమటిరెడ్డి



అశ్వారావుపేట, అక్టోబరు 11: తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా రైతులకు మేలు జరిగే విధంగా ఆయిల్‌ఫెడ్ పలురకాల అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకొని కర్మాగారాలను ఆధునికీకరిస్తోంది. ఇందులో భాగంగా అశ్వారావుపేటలోని ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి విద్యుత్ చార్జీల భారం తగ్గించేందుకు, నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను అందించేందుకు పామాయిల్ కర్మాగారం నిర్వహణకు అవసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకునేందుకు రూ.36కోట్లతో, 2.5 మెగావాట్ల సామర్థ్యంతో స్వంతంగా పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకొంది. తెలంగాణాలో ఆయిల్‌పామ్ కర్మాగారాలు స్వయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌లలో అశ్వారావుపేటలో ప్లాంట్ రెండోది కావడం గమనార్హం. ఈ పవర్ ప్లాంట్ వల్ల కర్మాగారం వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా పరోక్షంగా రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది.

ప్రారంభోత్సవానికి నలుగురు మంత్రుల రాక

పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించిన పవర్ ప్లాంట్‌ను శనివారం ప్రారంభించనున్నారు. ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ప్లాంట్ 2.5మెగావాట్ల సామర్థ్యంతో రూ.36కోట్లతో నిర్మించారు. ఈ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రహదారుల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్టు ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకరరెడ్డి తెలిపారు. ప్రారంభం అనంతరం ప్రముఖ శాస్త్రవేత్తలతో పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తారు. ఇప్పటికే కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్‌ఫెడ్ అధికారులు, రైతు సంఘ ప్రతినిధులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

ప్రయాణికులకు ఆర్టీసీ షాక్

ప్రత్యేక బస్సుల్లో చార్జీలపై 25 శాతం పెంపు

2

ఉపాధ్యాయ నియామకాల్లో గందరగోళం

- స్పోర్ట్స్ కోట అభ్యర్థులకు ఝలక్
- తర్వాతి కేటగిరీ వారికి పోస్టింగులు
- డీఈవో కార్యాలయం ఎదుట సంఘ నేతల హడావిడి
- పలువురిపై డీఈవో ఆగ్రహం

2

విజయీభవ

- నేడు దసరా...
- రైటర్‌బస్తీలో రావణ సంహారానికి ఏర్పాట్లు పూర్తి

కొత్తగూడెం సాంస్కృతికం, అక్టోబరు 11: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే దసరా సంబరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రజలు శనివారం ఘనంగా జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు. తొమ్మిది రోజులు రోజుకో అలంకారంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ ప్రత్యేకతను చాటుకున్న ప్రజానీకం దసరా వేడుకల్లో నిమగ్నమయ్యారు. మహిషాశురుడనే రాక్షసుడిని దుర్గాదేవి సంహరించడం, అదేవిధంగా పది తలల రావణుడిని రాముడు సంహరించడంతో విజయానికి ప్రతీకగా జరుపుకొనే పండగే దసరా... ఈ పండుగను విజయదశమి అనికూడ అంటారు. తెలంగాణాలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన దసరా పండుగను జరుపుకొనేందుకు సుదూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు, ఆడపడుచులు తమ సొంత ఇళ్లకు ఇప్పటికే చేరుకున్నారు. కుటుంబాలు బంధు మిత్రులతో సందడిగా మారాయి. దసరా సందర్భంగా రావణ సంహార కార్యక్రమాన్ని బాణసంచాలతో ఘనంగా నిర్వహించేందుకు కొత్తగూడెంలోని రైటర్‌బస్తీ ఏరియాలో సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ వేడుకను చూసేందుకు వేలాదిగా ప్రజలు తరలివస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక శమీ పూజలు నిర్వహించనున్నారు. వాహనాలు, ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

ఉత్సవ మండపాల్లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు...



రైతుబజార్ వద్ద గల పోశమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ మండపంలో శుక్రవారం అమ్మవారికి 1,116 నిమ్మకాయల మాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా దర్శన్ బస్తీలోని ఉత్సవ మండపంలో బలిహారణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కూలీలైన్ ఏరియాలోని సరస్వతీ శిశుమందిర్ వద్ద ఏర్పాటుచేసిన ఉత్సవ మండపంలో ఘనంగా హోమ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోనేరు చిన్ని గొల్లగూడెంలో ఏర్పాటుచేసిన ఉత్సవ మండపాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఓ ప్రకటనలో నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

నేడు శ్రీరామలీల మహోత్సవం

వీరలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



భద్రాచలం, అక్టోబరు 11: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం విజయదశమి వేడుకలు నిర్వహించనున్నారు. అలాగే స్థానిక దసరా మండపంలో శ్రీరామలీలా మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. స్వామివారికి ఉదయం ఆలయంలో శ్రీరామ మహా పట్టాభిషేకం, సాయంత్రం కూనవరం రోడ్డులోని దసరా మండపంలో విజయోత్సవం (శమీ పూజ) శ్రీరామలీలా మహోత్సవం నిర్వహించనున్నారు.

వీరలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న లక్ష్మీతాయారు అమ్మవారు శుక్రవారం వీరలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి వీరలక్ష్మి అలంకారం ధరింపజేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా నేడు అమ్మవారి మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ఉద్యోగినికి వేధింపులు

- పలుమార్లు హెచ్చరించినా మారని తీరు
- షీ టీంను ఆశ్రయించిన బాధితురాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు

2



వైభవంగా శ్రీచక్ర, రాజగోపుర కలశ ప్రతిష్ఠ

» పూజలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే

దమ్మపేట, అక్టోబరు 11: నాచారం గ్రామంలోని జగదాంబ సమేత జయలింగేశ్వర ఆలయంలో శ్రీపరమహంస పరివ్రాజకాచార్య శ్రీపుష్పగిరి నృసింహా పీఠాధిపతులు శ్రీనృసింహా భారతి స్వా మి ఆధ్వర్యంలో శ్రీచక్రప్రతిష్ఠ, రాజగోపుర కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి భవానిశంకర్, కమాండెంట్ నరుకుళ్ల త్రినాథ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమాలలో వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇరిగేషన్ సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబా బు పాల్గొనగా ఆలయకమిటీ సభ్యులు వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటి ఆధ్వర్యంలో భవానీశంకర్, కమాండెంట్ త్రినాద్ లు మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారేలను ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామకాల్లో గందరగోళం

» స్పోర్ట్స్ కోటలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి అయిన వారిని కాదని ఇతరులకు ఉద్యోగాలు
» డీఈవో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘ నాయకుల హడావుడి
» సంఘ నేతలపై డీఈవో ఆగ్రహం



ఉపాధ్యాయ సంఘాల నేతలపై అగ్రహం వ్యక్తం చేస్తున్న డీఈఓ వెంకటేశ్వరచారి

కొత్తగూడెం అర్బన్, అక్టోబరు 11: ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేసేందుకు స్పోర్ట్స్ కేటగిరికి నమోదుచేసుకున్న 15మంది అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్‌కు ఆహ్వానించిన అధికారులు.. వీరిని కాదని స్పోర్ట్స్ కోటాలో నమోదు చేసుకోని 5గురు అభ్యర్థులకు నియామకపత్రాలు ఇవ్వటంతో గందరగోళం నెలకొంది. శుక్రవారం స్పోర్ట్స్‌కు కేటాయించిన 5పోస్టుల లిస్ట్‌లో 15మంది అభ్యర్థుల్లో అర్హుల పేర్లు ఎందుకు లేవని, అసలు నమోదుచేసుకోని 5గురు అభ్యర్థులను స్పోర్ట్స్ కోటాలో ఏవిధంగా నియమించారని, లిస్టులను తీసుకుని అధికారులను వివరణ కోరారు. రాష్ట్రస్థాయి అధికారులు ఇచ్చిన లిస్టు ప్రకారం జాయినింగ్ రిపోర్ట్స్ తీసుకుంటున్నా మని, మీ అభ్యంతరాలను ఉన్నతాధికారులకు విన్నవిస్తామ ని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. స్పోర్ట్స్ కోటా ఎంపికపై అధికారులను వివరణకోరగా.. రోస్టర్ నిబంధనల ప్రకారం అర్హత లేకపోవడంతో రాష్ట్రస్థాయి అధికారులు 5 పోస్టులను ఓపెన్ కేటాగిరిలో ఎంపికచేశారని తెలిపారు.

వెబ్ అప్షన్ విధానంలో కేటాయింపు..

జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీల వివరాలను త్వరలో ప్రకటిస్తారు. దీని ఆధారంగా జాయినింగ్ రిపోర్ట్ సమర్పించిన ఉపాధ్యాయులు అన్‌లైన్‌లో వెబ్ అప్షన్లు ఇవాల్సి ఉంటుంది. మెరిట్, రోస్టర్ పాయింట్ల ఆధారంగా వెబ్ అప్షన్లు పరిగణలోకి తీసుకుని పాఠశాలలకు కేటాయిస్తారు. దసరా సెలవులు పూర్తయ్యి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు.

జిల్లాలో మిగిలిపోయిన 34 పోస్టుల విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాలప్రకారం చర్యలు తీసుకుంటాం. త్వరలో అధికారుల ఆదేశాలతో అభ్యర్థులకు పాఠశాలలను కేటాయిస్తామని డీఈవో తెలిపారు.

సంఘ నేతలపై డీఈవో ఆగ్రహం

ప్రభుత్వం డీఎస్సీ - 2024లో నియమించిన ఉపాధ్యాయులకు డీఈవో కార్యాలయంలో నియామకపత్రా లు అందించిన వారు జాయినింగ్ రిపోర్ట్‌లు ఇస్తున్న విషయం విదితమే. ఈక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతల హడవుడి అంతాఇంతా కాదు. శుక్రవారం నిబంధనలకు విరుద్ధంగా జాయినింగ్ రిపోర్ట్ తీసుకునే అధికారుల వద్దకు వెళ్లి విధులకు అంతరాయం కలిగించడంతో డీఈవో వెంకటేశ్వర చారి వారిపై అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా మీలో మార్పు రాకపోతే ఎలా అంటూ.. సంఘాల నేతల తీరుపై విసుగుచెందిన డీఈవో.. కార్యాలయం బయట మీ కార్యకలాపాలు నిర్వ హించుకోవాలని అన్నారు. జిల్లాలో 447 పోస్టులకు గాను 413 మందిని ఆయా పోస్టులకు ఎంపికచేశారు. మిగిలిన 34పోస్టులకు రోస్టర్ విధానంలో రిజర్వేషన్లు లేకపోవడంతో ఎంపికచేయలేదని అధికారులు తెలిపారు. జిల్లాలో నియామక పత్రాలు అందుకున్న 413మంది అభ్యర్థుల్లో గురువారం 201మంది, శుక్రవారం 208మందితో కలిపి మొత్తం 409 జాయినింగ్ కోసం రిపోర్ట్ చేశారు. మరో నలుగురు అభ్యర్థులు జాయినింగ్ రిపోర్ట్ చేయాల్సి ఉంది.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగినికి వేధింపులు

» పోలీసులను ఆశ్రయించిన ఉద్యోగిని » కేసు నమోదు

ఖమ్మంక్రైం, అక్టోబరు 11: ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ఉద్యోగినిపై అదే విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తిగతంగా, వృత్తిపరంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతో బాధితురాలు శుక్రవారం ఖమ్మం టుటౌన్ పోలీసులను ఆశ్రయించగా, వారు కేసు నమోదు చేశారు. పోలీసులు కథనం ప్రకారం.. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పీపీటీసీటీ విభాగంలో ఓ మహిళ కౌన్సిలర్‌గా విధులు నిర్వహిస్తుంది. అదే విభాగంలో విధులు నిర్వహిస్తున్న నున్నా శ్రీకాంత్, డీపీఎం సత్యకుమార్‌లు సదరు మహిళను కొంతకాలంగా అసభ్యపదజాలంతో మాట్లాడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో పలుమార్లు సదరు మహిళ వారిని హెచ్చరించినా, వారి తీరు మారకుండా అదేపనిగా వేధిస్తున్నారు. ఇటీవల ఎల్టీగా పని చేస్తున్న దొడ్డపునేని సురేష్ అనే వ్యక్తికి మద్యం తాగించి, అతని ఫోన్ ద్వారా సదరు మహిళకు ఫోన్ చేయించి అసభ్యంగా మాట్లాడించారు. దీంతో బాధితురాలు కుటుంబ సభ్యులకు విషయం తెలపడంతో, వారు షీటీంను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన షీటీం సిబ్బంది చాకచక్యంగా ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకుని విచారించారు. శ్రీకాంత్, సత్యకుమార్‌లు మద్యం తాపించి కావాలనే ఆమెతో అసభ్యపదజాలంతో మాట్లాడించారని పోలీసులకు వివరించాడు. దీంతో సదరు మహిళ శుక్రవారం టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య చేసేందుకు
కుట్ర పన్నుతున్నారని ఫిర్యాదు

ఖమ్మంక్రైం, అక్టోబరు11: ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఓ కార్పొరేటర్ భర్తను హత్య చేసేందుకు కుట్ర పన్నుతూ కొంతమందికి సుపారీ కూడా ఇచ్చినట్టు వైరల్ అయిన ఆడియోపై ఈనెల 7న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈఘటనపై కాంగ్రెస్ నాయకుడైన కార్పొరేటర్ భర్త మిక్కిలినేని నరేంద్ర శుక్రవారం రాత్రి ఖమ్మం టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సీఐ బాలకృష్ణ తెలిపారు. ఈనేపథ్యంలో నగరానికి చెందిన ఓ రౌడీషీటర్ సదరు కాంగ్రెస్ నాయకుడికి ఫోన్ చేసి సమాచారం అందించిన ఆడియోను కూడా పోలీసులకు అందించారు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు అసలు ఈకేసు వెనుక ఎవరున్నారు...ఎందుకు హత్య చేయాలని అనుకున్నారు...అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం



వాసం సీత(ఫైల్)

మణుగూరు టౌన్. అక్టోబరు11: మణుగూరు మండలంలో గురువారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెం దిన వాసం సీత (45) బతుకమ్మల నిమజ్జన కార్యక్రమానికి వెళ్లేందుకు తోగ్గూడెం గ్రామంలోని రోడ్డు దాటుతుండగా, అశ్వాపురం నుం చి మణుగూరు వైపునకు వస్తున్న గుర్తు తెలియని ద్వి చక్ర వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రురాలిని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి కుమార్తె భవానీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా పడి వ్యక్తి..



సతీష్(ఫైల్)

మండల పరిధిలోని చిక్కుడుగుంట గ్రామానికి చెందిన ఉప్పాక సతీష్ (35) ట్రాలీ ఆటో ద్వారా చుక్కుడగుంట గ్రామంలో వాటర్ క్యాన్లు సప్లై చేస్తుండగా, ఆటో మట్టికుప్పను ఢీ కొని అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రం గా గాయపడిన సతీష్‌ను హైదరాబాద్ తరలిస్తుండగా, మార్గమ ధ్యలో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతు డి అన్న హరిబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింగరేణి ఉజ్వల భవిష్యత్‌కు
సమష్టిగా శ్రమించాలి: కూనంనేని

కొత్తగూడెం, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి సంస్థ పురోభివృద్ధి, ఉజ్వల భవిష్యత్‌కు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూగర్భ గనులు, ఉపరితల గనులు, అనుబంధ విభాగాల్లో శుక్రవారం నిర్వహించిన 'ఉజ్వల సింగరేణి కార్మికుల పాత్ర' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు మాత్రమే పరిమితమైన తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీఎస్ఆర్ నిధులు కోల్‌బెల్టు ప్రాంతాల అభివృద్ధి కోసం కాకుండ మంత్రుల నియోజకవర్గాలకు మళ్లించుకుని అన్యాయం చేశారని, మితిమీరిన రాజకీయ జోక్యంతో సంస్థను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులకు భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించాలని, ఒక పూట భోజనం, ఒక స్వీట్‌బాక్స్‌తో కార్మికులు, ఉద్యోగులు సంతృప్తి చెందరని వారి సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం పై యాజమాన్యం, ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఇటీవల కాంట్రాక్టు కార్మికులకు సాధించిన లాభాల వాటా, పీఎల్ఆర్ బోనస్, పండుగ అడ్వాన్సులు, వివిధ రకాల అలవెన్సులు సాధించి పెట్టింది సుదీర్ఘ చరిత్ర ఉన్న ఏఐటీయూసీనే అని, యూనియన్ కొమరయ్య, విఠల్ రావు వంటి నాయకుల కృషి ఉందని గుర్తు చేశారు. కార్మికు లకు అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, గుర్తింపు సంఘం నాయకులు కె. రాజ్‌కుమార్, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి. వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున రావు, ఎస్‌వి. రమణమూర్తి, గట్టయ్య, శ్రీనివాస్, రాములు, కిష్టోఫర్, పాల్గొన్నారు.

సిరిపురం గ్రామాన్ని తీర్చిదిద్దుతాం

మధిరరూరల్, అక్టోబరు11: సోలార్ విద్యుత్ పనులు పూర్తైన తర్వాత సిరిపురం గ్రామం దేశాన్ని ఆకర్షిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన సిరిపురం గ్రామాన్ని భట్టి సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలోని రామాలయ ప్రాంగణంలో గ్రామస్థులతో నిర్వహిం చిన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని సిరిపురం గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానమని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనేది తన ఆకాంక్ష అని అన్నారు. అందుకే సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టుగా ఈ గ్రామాన్ని ఎంపిక చేశానని తెలిపారు. రైతులపై భారం మోపకుండా ప్రభుత్వమే పైలెట్ ప్రాజెక్టు గ్రామాలలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామంలో వ్యవసాయ పంపుసెట్లకు ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసిన తర్వాత ఇది ఎలా సాధ్యమైందో చూసేందుకు రావడానికి దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుంచి మంత్రులు, అధికారులు గ్రామాన్ని క్యూకడతారని తెలిపారు. ప్రకృతి ప్రసాదించే సూర్యరశ్మి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి అవసరాలకు సరిపోయే విధంగా వాడకుని మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మి అదనపు ఆదాయం ఆర్జించే విధంగా అభివృద్ధి చెందే సిరిపురం గ్రామం భవిష్యత్తులో దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. మార్పు రావాలి...అభివృద్ధి చెందాలన్న ప్రగతిశీల భావాలు కలిగిన రైతులు, ప్రజలు, నాయకులు సిరిపురం గ్రామంలో ఉన్నారని, అందుకే ఈగ్రామాన్ని సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. సోలార్ విద్యుత్ పైలెట్ గ్రామంగా తమ గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల భట్టి విక్రమార్కకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, సిరిపురం రైతులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కర్నాటి రామారావు నివాసం వద్ద గ్రామప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఈసందర్భంగా భట్టికి మాజీసర్పంచ్ కర్నాటి రామారావు ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.

పేదింటి బిడ్డలకు ప్రపంచస్థాయి విద్య

» ఇంటిగ్రేటేడ్ పాఠశాలలు పలు రాష్ట్రాలకు ఆదర్శం కానున్నాయి » ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

బోనకల్, అక్టోబరు 11: వ్యక్తిత్వాన్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమే విద్య అని, అణిచివేతలు, అసమానతలను రూపుమాపడం విద్యతోనే సాధ్యమవుతుందని, పేదింటి బిడ్డలకు ప్రపంచంతో పోటీపడే స్థాయి విద్యను అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు, నైతిక విలువలు, క్రీడా నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, తాను ప్రభుత్వ బడుల్లో చదివామని, ఇద్దరం కలిసి నేటి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే ఆలోచనతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ పాఠశాలలను ప్రారంభిస్తామన్నారు. బడ్జెట్‌లో 5వేల కోట్లు ఇందు కోసం కేటాయించామని, పాఠశాలలకు చేరుకోవడానికి చుట్టు రోడ్లు వేయడానికి యుద్ధ ప్రతిపాదికన పనులు చేస్తున్నామని తెలిపారు.

తెలంగాణా సాయుధ పోరాటంలో మధిర గడ్డకు ప్రత్యేక చరిత్ర ఉందని, ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్ తరాల అభివృద్ధికి బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపడం వలనే రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నానని, ఇక్కడ ప్రజల రుణం అభివృద్ధి ద్వారా తీర్చుకుంటానని తెలిపారు. తన చిన్నతనంలో అమ్మ తలదువ్వి, జాగ్రత్తలు చెప్పి పాఠశాలకు పంపేదని, ఏడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకునే వరకు ఆమె భయంతో ఎదురు చూసేదని భావోద్వేగానికి లోనయ్యారు. సింగిల్ టీచర్ స్కూల్‌లో చదివిన తాను, నాడు పడిన కష్టాలు నేటి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు రావొద్దన్న ఆలోచనతో విద్యకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డీఈవో సోమశేఖర శర్మ, ఎంఈవో దామాల పుల్లయ్య, రాష్ట్ర గిడ్డంగులు, హస్తకళల ఛైర్మన్లు రాయల నాగేశ్వరావు, నాయుడు సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు, మోదుగు సుదీర్‌బాబు, బీపీ నాయక్, పొన్నం వెంకటేశ్వరావు, జమ్ముల జితేందర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్, సర్పంచ్‌లు ఉమ్మినేని కోటయ్య, ఉమ్మినేని బాబు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సమానత్వాన్ని పెంచేందుకే సమీకృత గురుకులాలు

» రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, అక్టోబరు 11: గత పాలకులు కులాలు, మతాల వారీగా విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని, విద్యార్థుల్లో కుల, మత భావనను పోగొట్టి అందరూ సమానమే అనే భావనను నెలకొల్పేందుకు తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్లులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శుక్రవారం ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సమీకృత గురుకల పాఠశాలలను నిర్మించడం జరుగుతుందన్నారు. సుమారు 3 వేల నుంచి 4 వేల మంది పిల్లలు చదువుకునే విధంగా నిర్మిస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యరంగానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 28 పాఠశాలల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయన్నారు. అందులో రాష్ట్రంలో మొదటిగా పాలేరులో శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. గత గురుకుల పాఠశాలను మంజూరు చేసి భవనాలు లేక శిథిల భవనాలలో కూలడానికి సిద్ధంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాల భవనాలలో ఎక్కువ అద్దెలు చెల్లిస్తూ గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఎక్కడాలేవని, వీటి వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర గిడ్డంగుల శాఖ ఛైర్మన్ రాయల నాగేశ్వర రావు, డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఈవో సోమశేఖరశర్మ, తహసీల్దార్ రాంప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ హరినాథబాబు, శ్రీసీటీ ఛైర్మన్ గురికపాటి వెంకట్రావు, బండి జగదీష్ పాల్గొన్నారు.

పండుగ వేళ ప్రయాణీకులకు ఆర్టీసీ షాక్

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 11: దసరా పండగ సందర్భంగా వివిధ ప్రాంతాలకు, గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులతో ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఏడు బస్టాండ్లు ప్రయాణీకులతో కళకళలాడాయి. శుక్రవారం ఖమ్మం నగరంలోని నూతన బస్టాండ్, సిటీబస్టాండ్ ప్రయాణీకులతో కిక్కిరిసింది. ప్రయాణీకులకు సరిపడా ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటుచేయకపోవడంతో పలువురు ప్రయాణీకులు డూటీలో ఉన్న ఆర్టీసీ అధికారులను నిలదీశారు. గంటల కొద్దీ ప్రయాణీకులు బస్సుల కోసం ఎదురుచూశారు. పండుగ సందర్భంగా ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో టికెట్ చార్జీలను సాధారణ చార్జీలకంటే అధికంగా వసూలు చేస్తున్నారు. ఉన్న టికెట్‌పై 25శాతం అధికంగా డబ్బులు వసూలు చేయడంతో ప్రయాణీకులు లబోదిబోమంటున్నారు. గతేడాది సాధారణ చార్జీలతోనే పండుగకు బస్సులు నడిపిన అధికారులు ఈఏడాది 25శాతం అధికంగా తీసుకోవడంతో ప్రయాణీకులు జేబులకు చిల్లుపడుతుందని పలువురు ప్రయాణీకులు వాపోతున్నారు.

యువతను అగ్రభాగంలో నిలుపుతాం

» వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, అక్టోబరు 11: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 25ఏళ్ల రాజకీయ అనుభవంతో ప్రపంచం ముందు తెలంగాణ యువతను నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు అంతర్జాతీయ విద్యా నాణ్యతా ప్రమాణాలతో విశేషమైన కృషితో తెలంగాణ వ్యాప్తంగా ఒకే రోజు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల భవన సముదాయాలకు రూ. 5వేల కోట్లు నిధులు కేటాయించి శంకుస్థాపనలు చేశామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకలతండాలో ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల భవనాలకు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రత్యేక చొరవతో 24గంటల్లోనే 25 ఏకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీకృత గురుకులాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఎన్నో ఇబ్బందులు, అవాంతరాలు, ఆర్థిక లోటుతో ఉందన్నారు. అయినా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రజాసంక్షేమ, రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే తెలంగాణ విద్యార్థుల కోసం రేపటి యువత భవిష్యత్ కోసం అధికారంలోకి వచ్చిన కేవలం 8 నెలల కాలంలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేయటం దేశంలోనే ఆదర్శనీయమన్నారు. దేశానికి యువతే బలమైన సంపదని, తెలంగాణ యువతను అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ముందు వరసలో ఉంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. యువత గంజాయి, మత్తు పానీయాలకు బానిస కాకుండా ఆదర్శవంతంగా విద్యాభ్యాసం చేసి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

ఒకే సంవత్సర కాలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు రూ.5వేల కోట్లు కేటాయించటమే ఒక విప్లవంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నేటి యువత రేపటి భవిష్యత్ కోసం ప్రపంచం ముందు తలెత్తుకొని నిలబడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యా బోధన, ఆటలు, వసతి, నైపుణ్యాబివృద్ధి నినాదంతో మెరుగైన ఫ్యాకల్టీతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాలకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడాలంటే సరైన విద్యా ద్వారానే సాధ్యమైతుందని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పాఠశాలకు రూ.300 నుంచి రూ.350 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.

గత ప్రభుత్వంలో మట్టి గుట్టలను దొంగలు దొచుకున్నారని అటువంటి ప్రకృతిని తిరిగి కాపాడి ఆదే స్థానంలో విద్యా సౌధాలను నిర్మిస్తున్నామని అన్నారు. రఘునాథపాలెం ఒకే ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ పాఠశాలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలతో పాటుగా త్వరలో ఇస్కాన్ దేవాలయం పాఠశాల, ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోనే విద్యా, వైద్య రంగాల్లో రఘునాథపాలెం మండలం జాతీయ స్థాయిలోనే ప్రత్యేకతను సాధించబోతుందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడైతే ప్రకృతి విధ్వంసం జరిగితే ఆదే ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా, వైద్య రంగాలను ప్రారంబించటం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాల భూ బాధితులకు న్యాయం చేయాలని ఈ మేరకు ఖమ్మం ఏఎంసీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్ ద్వారా భూ నిర్వాసితుల జాబితాలను సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి తుమ్మల సూచించారు.



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యా, నైపుణ్యాలను అందించేందుకు పాఠశాల ఉపయోగపడుతుందని అన్నారు. కులాలకు అతీతంగా ఆడ్మిషన్లు కల్పించటం రేపటి తరానికి మంచి సందేశమన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులలు ఉండటంతో అభివృద్ధి సంక్షేమ పథకాల్లో తిరుగులేని విధంగా నిధులు కేటాయింపు జరుగుతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా 28పాఠశాలలు శంకుస్థాపన జరిగితే వాటిలో మూడు ఖమ్మం జిల్లాలోనే ఏర్పాటు చేయటమే ఇందుకు నిదర్శనమన్నారు. పోలీసు కమిషనర్ సునీల్ దత్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మలీదు జగన్, కమర్తపు మురళి, పాలేపు విజయవెంకటరమణ, ఖమ్మం ఏఎంసీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం, రావూరి సైదబాబు తదితరులు పాల్గొన్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట
3
శనివారం 12 అక్టోబరు 2024

నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి: డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ రహమాన్

జూలూరుపాడు, అక్టోబరు 11: దసరాను పురస్కరించుకొని గ్రామాలలో శనివారం దుర్గాదేవి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ అన్నారు. శుక్రవారం జూలూరుపాడు సర్కిల్ కార్యలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివాదాలు తలెత్తకుండా ఊరేగింపు జరుపుకోవాలని అన్నారు. రాత్రి 9 గంటల కల్లా కార్యక్రమాలను పూర్తి చేయాలని తెలిపారు. ఘర్షణలు చోటుచేసుకుంటే ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బంది పటిష్ట బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ ఇంద్రాసేనారెడ్డి, ఎస్సై బి.రాణాప్రతాప్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత అశ్వాపురం లెవన్

మణుగూరు. అక్టోబర్ 11 : గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం గత వారం రోజులుగా మణుగూరు ఓల్డ్ స్టోర్స్ ఎదురుగా ఉన్న స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా అశ్వాపురం లెవన్ జట్టు నిలువగా రన్నర్‌గా మణుగూరు మ్యాగీ జట్టు నిలిచింది. శుక్రవారం జరిగిన తుదిపోరులో విజయాన్ని కైవసం చేసుకున్న అశ్వాపురం లెవన్ జట్టుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రూ25 వేల చెక్కుతో పాటు విజేత ట్రోఫీని అందించారు. ఈ టోర్న మెంట్‌లో మొత్తం 56 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు గంట్ల రమేష్ బాబు తెలిపారు. రన్నర్‌గా నిలిచిన జట్టుకు కూడా 15 వేల రూపాయాల చెక్కుతో పాటు రన్నర్ ట్రోఫీని అందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రముఖులు గంటా రాంబాబు, సాయిన్ని వెంకటేశ్వరరావు, కూచిపూడి బాబు, ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

యాంత్రిక శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

మణుగూరు. అక్టోబర్ 11: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఉన్న యాంత్రిక శక్తిని సద్వినియోగం చేస్తూ వాటిని 20 గంటల పాటు పనిచేయిస్తూ నిర్ధేశిత లక్ష్యాలను సాధించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఏరియాలో ని మణుగూరు ఓసీ గనిలో నిర్వహించిన ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎల్ఈడీల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఎండీ బలరామ్‌నాయక్‌ల సందేశాలను వీక్షించారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి



కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు 11: తపాలా సేవలను ప్రతీ ఒక్కరు వినియోగిం చుకోవాలని కొత్తగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. శుక్రవారం సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ల పరిదిలో గల గ్రామ ప్రజలకు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లలో ఎన్నో పథకాలు, బీమాకు సంబంధించిన ఎన్నో పాలసీలు ఉన్నాయన్నారు. అదేవిధంగా పోస్ట్ ఆఫీస్ నందు పొదుపు చేసుకోవడంతో ద్వారా భ ద్రతతో పాటుగా ఆకర్షణీయ వడ్డీ రేటు పొందవచ్చు అని స్పష్టం చేశారు. పోస్ట్ ఆఫీస్ నందు ఆర్‌డి, ఎస్‌బి, ఎస్ఎస్ఏ, పిపిఎ, కెవిపిటిడి, ఎస్‌సిఎస్ఎస్, ఎన్ఎస్‌సి వంటి ఎన్నో పొదుపు పథకాలు ఆర్‌పిఎల్ఐ, పీఎల్ఐ వంటి బీమా పథకాలు ఉన్నాయన్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట
4
శనివారం 12 అక్టోబరు 2024

దసరా వెలుగులు నింపాలి: కలెక్టర్

కొత్తగూడెం, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగను పురస్కరించుకుని కలెక్టర్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఊరూ, వాడా, చిన్నా, పెద్ద తేడా లేకుండా 9రోజులపాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలకు కోలాటాలు, నృత్యాలతో ఎంతో సందడి చేశారని అన్నారు. విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలయి ఆయన ఆకాంక్షించారు. జిల్లా చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో జిల్లా ఆదర్శంగా నిలవాలని, అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇదిలావుండగా కొత్తగూడెం నియోజచకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

'జిల్లా అభివృద్ధిపై మంత్రులు దృష్టి సారించాలి'



జూలూరుపాడు, అక్టోబరు 11: జిల్లా అభివృద్ధిపైన ముగ్గురు మంత్రులు దృష్టి సారించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం జూలూరుపాడులో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టకుండా మాటాలతో కాలం వెల్లదీస్తుందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్ట్‌ను ఆర్భాటంగా ప్రారంభించారే తప్ప రైతులకు నేటికి గదావరి జలాలను అందించలేదన్నారు. భద్రాద్రి జిల్లాలో ప్రతి ఏకరాకు సీతారామ జలాలను అందించే విధంగా జిల్లా మంత్రులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారాన్ని అందించటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, సహాయ కార్యదర్శి నాయిని రాజు, జిల్లా నాయకులు కల్పన, ఏదులాపురం గోపాలరావు, బాణోత్ ధర్మా, సత్యం, రాము తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే భవిష్య భారతానికి పునాదులు: పాయం

మణుగూరు, అక్టోబరు 11: విజ్ఞానంతోనే భవిష్య భారతానికి పునాదులు ఏర్పడతాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యాలమ్మ నగర్‌లోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచం విజ్ఞానం నేర్వని దశలో భారత్‌లో అంతులేని విజ్ఞానం పరిఢవిల్లిందన్నారు. విద్యావంతులైన యువతీ యువకులు ఈ గ్రంథాలయాలను వినియోగించుకోవడం ద్వారా తమ ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో పుస్తకాల పఠనం ద్వారా అపార విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. విద్యా, వినోదం ప్రభుత్వం నిర్వహించే పలు పోటీ పరీక్షల కొసం అవసరమైన పుస్తకాలను మణుగూరు మండల తహశీల్దార్ రాఘవ రెడ్డి బహూకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవ రెడ్డి, కమీషనర్ ఉమామహేశ్వరరావు, ఎంపిడివో శ్రీనివాస్; ఎంపీవో పి.వెంకటేశ్వర్లు ఎస్ఐ రంజిత్, కాంగ్రెస్ నాయకులు పి నవీన్ కూచుపూడి బాబు, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు

కొత్తగూడెం, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండ రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేస్తుందని, ప్రతి కార్మికుడు కిట్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. నియోజకవర్గ పరిధిలోని 25మంది శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన రూ.3.50లక్షల విలువ చేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లు గీత సొసైటీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సైజ్‌శాఖ నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల బీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారని, తక్షణమే రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరించాలని, సొసైటీలతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఎక్సైజ్‌శాఖకు సూచించారు. సింగరేణి ప్రాజెక్టులు, నీటి ప్రాజెక్టులతో చెట్లను కోల్పోతున్న కుటుంబాలకు, సొసైటీలకు వనాల పెంపకానికి జీవో 560 ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాటమయ్య రక్షణ కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, బీసీ సంక్షేమశాఖ అధికారిని ఇందిర, ఎక్సైజ్ సీఐ జయ శ్రీ, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య, నర్సింహారావు, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో మృతదేహం లభ్యం

పాల్వంచ, అక్టోబరు11: పాల్వంచ ఒడ్డుగూడెం క్రాస్ రోడ్డు వద్ద మురుగు కాల్వలో మృతదేహం లభ్యమైంది. పాల్వంచ ఒడ్డుగూడెం క్రాస్‌రోడ్డులోని మురుగు కాలువలో శుక్రవారం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సం ఘటనా స్థలానికి చేరుకొని, విచారణ జరిపి మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహానికి ఉన్న దుస్తుల్లో దొరికిన ఆధార్ కార్డు సహాయంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా మృతుడు గత నెల 27 నుంచి కనిపించకుండా పోయిన బొల్లి సమ్మయ్య (58)గా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. దుస్తులు, ఆనవాళ్లను, బెల్టు తదితర వస్తువులను గుర్తించిన కుటుంబ సభ్యులు సైతం మృతదేహం సమ్మయ్యదిగా నిర్ధారించారు. సమ్మయ్య స్థానిక కేటీపీఎస్ 7వ దశలో జేపీఏగా విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల 27న ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతను ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం ప్రయత్నించారు. చివరకు ఈ నెల 7న తన భర్త కనిపించకుండా పోయాడని అతని భార్య లక్ష్మి పాల్వంచ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా అకస్మాత్తుగా కాలువలో శవమై తేలాడు. సమ్మయ్యకు మద్యం సేవించే అలవాటు ఉందని, అలా మద్యం సేవించి ఆ మత్తులో కాలువలో పడి మృతి చెంది ఉంటాడని, కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ అడిషనల్ ఎస్ఐ రాఘవయ్య తెలిపారు.

కోటమైసమ్మ జాతర ప్రారంభం

ఇల్లెందురూరల్, అక్టోబరు 11: ఇల్లెందు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయితీ నిజాంపేట కోటమైసమ్మ జాతర శుక్రవారం ప్రారంభం అయింది.జాతర సందర్భంగా గ్రామ పంచాయితీలోని రేపల్లెవాడ,నిజాంపేట, గ్రామాలనుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతర చుట్టుప్రక్కల గ్రామాలనుంచి భక్తులు బారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి నాయకులు మాజీ సర్పంచ్ అలేం కౌసల్య, సుర్నపాక కోటేశ్వరావు, వర్స రామనాదం, రచ్చ నాగేశ్వరావు, పూనెం శ్రీరాములు, చుక్క నాగరాజు, గాజుల వెంకన్న, వర్స మునసలయ్య, అమడగాని ఉపేందర్, దోంతు నరేష్, లక్ష్మణ్‌స్వామి, అలేం కృష్ణ, కల్తి రామూర్తి, ఎడారి కోటేశ్వ రావు, జ్యోతి బాబు, గంగారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.